# బద్ర్ యుద్ధము గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంఘటనలు మధ్య తూర్పులో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా మరల దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 10.11. 2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ - أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ ○ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి బద్ర్ తర్వాత తక్షణ సంఘటనల ప్రస్తావన జరుగుతుండెను. రెండవ హిజ్రి సంIIలోని సంఘటనలలో ఒకటి జన్నతుల్ బఖీ స్థాపన ప్రస్తావన గలదు. దీని వివరములు ఇట్లు గలవు. మదీనా మునవ్వరలో యూదులతో పాటు ఇతర తెగల కు తమ తమ ఖ్రబిస్తాన్ ఉండెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్నప్పుడు ముస్లింలకు విడిగా ఖ్రబిస్తాన్ అవసరముండెను. కావున బఖీవుల్ ఘర్ఖద్ ఖ్రబిస్తాన్ ముస్లింకు ఎన్నుకోబడెను. ఎక్కువ వృక్షములు ఉన్న స్థలంను అరబిలో ఘర్ఖద్ అంటారు. ఈ ఖ్రబిస్తాన్‌ను జన్నతుల్ బఖీ అని కూడ అంటారు.

హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ అహ్మద్ గారు (రజి) ఇట్లనిరి. రెండవ హిజ్రిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింల కొరకు ఒక ఖ్రబిస్తాన్‌ను ఎన్నుకొనిరి. ఇదే జన్నతుల్ బీఖ. ఈ ఖ్రబిస్తాన్‌లో అందరి కంటే ముందుగా ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) సమాధి చేయబడిరి. వారు (రజి) చాలా పుణ్యాత్ములు, ఆరాధకులు, మంచి మనస్తత్వం కలిగినవారు. ఇస్లాంలో చేరిన తర్వాత ఒకసారి వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పూర్తిగా ప్రపంచంను వీడి, భార్యా పిల్లల నుండి దూరమై తమ జీవితంను కేవలం దైవ ప్రార్థన కొరకు సమర్పించుటకు అనుమతి కోరిరి. వారు స.అ.స. ఇట్లు బోధించిరి. దేవుని హక్కు దేవునికి చెల్లించుము, భార్యా పిల్లల హక్కు భార్యా పిల్లలకు చెల్లించుము, అతిథుని హక్కు అతిథునికి చెల్లించుము, నీ మనసు హక్కు మనసుకు చెల్లించుము. ఈ హక్కులన్నిటిని అల్లాహ్‌యే నియమించెను. వాటిని చెల్లించుట కూడ ప్రార్థనే అనబడును. అనగా హక్కుల చెల్లింపు ప్రార్థనలోని భాగమే. సారాంశమేమనగా ప్రపంచంను వీడుటకు ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి)కు అనుమతివ్వలేదు, ఇస్లాం ప్రపంచంను పూర్తిగా విడిచిపెట్టి అవివాహితునిగా మిగిలి పోవడంను అనుమతించలేదు. తద్వారా తమ సమాజంలో అతివృష్టి, అనావృష్టికి మధ్యమార్గంను సూచించిరి. ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) మరణంతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా బాధ కలిగెను. మరణించిన తర్వాత వారి నుదుటిని వారు స.అ.స. ముద్దాడిరని, అప్పుడు వారి కండ్లు తడిచి

ఉండెనని కథనంలో గలదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను బనీ ఘత్ఫాన్ యుద్ధంను ప్రస్తావింతును. ఘత్ఫాన్ శాఖ బనీ సాలబ్, బనూ ముహారిబ్ ముస్లింలకు విరుద్ధంగా ఒక చోట ప్రోగవుతున్నారని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారమందినది. ఈ సమాచారమందగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 450 మంది అనుచరులతో కలిసి బయలు దేరిరి. రబీఉల్ అవ్వల్ హిజ్రి 3వ సం॥లో ఈ యుద్ధం సంభవించినది. అన్యారాధకుల సమూహంనకు వ్యతిరేకంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరగా బనూ ఘత్ఫాన్ ఒక వ్యక్తి దొరికెను. అనుచరులు అతణ్ణి బంధించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ప్రవేశపెట్టిరి. అతడు తన తెగ కదలికల గురించి సమాచారం అందించెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతణ్ణి ఇస్లాంలోకి ఆహ్వానించిరి. అతడు తక్షణమే ఇస్లాం స్వీకరించెను. ఆ వ్యక్తి వారి స.అ.స.తో ఇంకా ఇట్లనెను. మీరు స.అ.స., ముస్లింల సైన్యం తమ వైపు వస్తున్నదని తెలుసుకున్నప్పుడు వారెన్నడు పోటీకి ముందుకు రారు, చుట్టు ప్రక్కల పర్వతముల పైకి ఎక్కిపెతారు. ముస్లింలు వారి వైపు వెళ్లినప్పుడు నిజంగానే వారు పోటీ చేయకుండా చుట్టు ప్రక్కల పర్వతములపై ఎక్కిరి. ఇదే సందర్భంగా ఆ ప్రఖ్యాత సంఘటన సంభవించెను. వారు స.అ.స. ఒక వృక్షపు నీడన విశ్రాంతి తీసుకుంటుండగా, అనుచరులు తమ పనులలో నిమగ్నమై వుండగా ఒక వ్యక్తి వారి స.అ.స.పై ఖడ్గము లేపెను. ఓ ముహమ్మద్! ఇప్పుడు నాతో నిన్ను ఎవరు రక్షిస్తారు? అని ఆ వ్యక్తి ప్రశ్నించెను. అల్లాహ్ అని వారు స.అ.స. సమాధానమిచ్చిరి. వెంటనే అతని చేతి నుండి ఖడ్గము పడిపోయెను.

ఈ యుద్ధ సంఘటనలలో ఒక సంఘటన హజ్రత్ రుఖయ్యాహ్ (రజి) మరణము, హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) వివాహం కూడ గలదు. కథనం ప్రకారము హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ కొరకు బయలు దేరినప్పుడు హజ్రత్ రుఖయ్యాహ్ అనారోగ్యముతో ఉండిరి. కావున వారి సేవ కొరకు వారు స.అ.స. హజ్రత్ ఉస్మాన్ (రజి)ను మదీనాలోనే వదిలి వెళ్లిరి. హజ్రత్ జైద్ బిన్ హారిస (రజి) బదర్ యుద్ధ విజయ శుభవార్త అందించుటకు మదీనా వచ్చిన రోజే హజ్రత్ రుఖయ్యాహ్ (రజి) మృతి చెందిరి. హజ్రత్ రుఖయ్యాహ్ (రజి) మృతి చెందిన తర్వాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ (రజి)ను కలిసినప్పుడు ఉమ్మె కుల్సూమ్ (రజి) నికాహ్ రుఖయ్యాహ్ మెహెర్ అంత మెహెర్, ఆమెతో మంచిగా ప్రవర్తించినందుకు నీతో చేయించానని అనిరి. వివాహానంతరం మూడు రోజులకు ఉమ్మె కుల్సూమ్ (రజి) వద్దకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి, ఇట్లడిగిరి. ఓ నా ప్రియమైన కుమార్తె! నువ్వు నీ భర్తను ఎలా పొందావు? బదులుగా ఉమ్మె కుల్సూమ్ (రజి) ఇట్లనిరి. ఉస్మాన్ మంచి భర్త. హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) హిజ్రి 9వ సం॥లో అనారోగ్యంనకు గురై మృతి చెందిరి. హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) మృతి చెందినప్పుడు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నాకు మూడవ కుమార్తె ఉండినచో ఆమె వివాహం కూడ ఉస్మాన్ (రజి)తో చేసేవాడిని.

హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) వివాహంను ప్రాస్తవిస్తు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ సతీమణి మృతి చెందిన తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఫాతిమా (రజి) కంటే పెద్ద కాని

రుఖయ్యాహ్ (రజి) కంటే చిన్నవారైన తమ రెండవ కుమార్తె ఉమ్మె కుల్సూమ్ (రజి) వివాహం హజ్రత్ ఉస్మాన్ (రజి)తో చేయించిరి. అందుకే హజ్రత్ ఉస్మాన్ (రజి)ను జున్నూరైన్ (రెండు కాంతులు గల) వారని అంటారు. హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) నికాహ్ రబీఉల్ అవ్వల్ మూడవ హిజ్రిలో అయ్యెను. ఇది హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి)కు ద్వితీయ వివాహం. ఇంతకు ముందు హజ్రత్ రుఖయ్యాహ్ (రజి), హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి) నికాహ్ హుజూర్ స.అ.స. చిన్నాన్న అబూలహబ్ ఇద్దరు కుమారులతో జరిగెను. కాని సాగనంపక ముందే ధార్మిక విభేదం వలన ఈ వివాహం రద్దయ్యెను.

ఈ కాలపు సంఘటనలలో బనూ సులైమ్ యుద్ధ ప్రస్తావన కూడ గలదు. బనూ సులైమ్ భారీ సంఖ్యలో ముస్లింలకు వ్యతిరేకంగా గుమికూడుతున్నారని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ బదులుగా అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ (రజి)ను మదీనాలో ఉపాధ్యక్షునిగా నియమించి 300 మంది అనుచరులతో కలిసి 6 జమాదిఉల్ ఊలా రోజున బయలు దేరిరి. మరో కథనం మేరకు హజ్రత్ ఉమర్ (రజి)ను తమకు బదులుగా ఉపాధ్యక్షునిగా నియమించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మార్గమధ్యలో బనూసులైమ్ ఒక వ్యక్తి కలిసెను. బనూ సులైమ్ చెల్లా చెదురైనారని అతడు చెప్పెను. పరిశోధించగా అతని మాట నిజమని తేలెను. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చిరి, ఎలాంటి యుద్ధం జరగలేదు.

మరో సరయ్య (యుద్ధం) జైద్ బిన్ హార్స జరిగెను. దీని వివరములు ఇట్లు లభిస్తాయి. ఒక రోజు సఫ్వాన్ బిన్ ఉమయ్యాహ్ తన సహచరులతో ఇట్లనెను. ముస్లింలు మన వ్యాపార కేంద్రం సిరియా వరకు వెళ్లే మార్గమును మూసివేశారు. సముద్ర తీర మార్గంను విడిచి ఇరాఖ్ గుండా సిరియా వెళ్లవచ్చునని ఒక వ్యక్తి సలహా ఇచ్చెను. కావున మార్గం గురించి తెలుసుకొనుటకు ఒక వ్యక్తి సహకారంతో బయలు దేరాలని సఫ్వాన్ బిన్ ఉమయ్యాహ్ నిర్ణయించెను. కనుక బృందం సన్నాహాలు మొదలు పెట్టెను. ఈ సరయ్యాహ్ జమాదిఉల్ ఆఖర్ మూడు హిజ్రిలో సంభవించెను. ఈ వార్త ఎలాగైనా మదీనా వాసులకు తెలియకూడదని బృంద సభ్యులు పూర్తిగా కృషి చేసిరి. కాని దేవునికి మరో రకంగా ఇష్టముండెను. ఈ వార్త హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. వారు స.అ.స. వంద అశ్వరోహణులను హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) నాయకత్వంలో పంపిరి. ఇది హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) మొదటి యుద్ధం. ఇందులో వారు అమీర్‌గా బయలు దేరి, విజవంతంగా తిరిగి వచ్చిరి.

హుజూర్ ఇట్లనిరి. ఈ వ్యాపార బృందంలను నిలువరించవలసిన అవసరమేముండెననగా ఈ బృందంల ద్వారా సంపాదించిన లాభమును ముస్లింలకు విరుద్ధంగా వినియోగించేవారు. ఆ కాలంలో ఈ బృందంలను నిలువరించుటను మనము నేడు వివిధ దేశాలపై ఆర్థిక ఆంక్షలను విధించండంతో పోల్చ వచ్చును. నేడు ఈ దేశాలు కక్షపూరితంగా కూడ ఆంక్షలు విధిస్తున్నాయి, వీరు ఇస్లాంను ఏ విధంగా విమర్శించగలరు!

ఖుత్బా రెండవ భాగంలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను పాలస్తీనా కొరకు మరల దుఆల పిలుపు ఇవ్వదలచితిని. ఇప్పుడు కొందరు భయపడుతూనే ఈ హింసకు వ్యతిరేకంగా మాట్లాడడం మొదలు పెట్టుట కొసమెరుపు. వాస్తవానికి కొందరు యూదులు సైతం ఈ దౌర్జన్యంనకు విరుద్ధంగా

నినదిస్తున్నారు. మమ్ములనెందుకు అపనిందకు గురి చేస్తున్నావని తమ ప్రభుత్వంతో అన్నారు. సారాంశమే మనగా చిన్న చిన్న మాటలు ఇతరులలో వ్యక్తమవుతున్నవి. పాలస్తీనీయులకు సహాయం అందుటకు ప్రతి రోజు 4 గం॥లు యుద్ధంలో విరామం ఇవ్వాలని అంటున్నారు. దీనిని ఎంత వరకు ఆచరిస్తారో మిగతా 20 గం॥లలో వారెంత వరకు దాడులు చేస్తారో అల్లాహ్‌కే మంచిగా తెలుసు. వారి స్వంత లాభాలున్నవి. అల్లాహ్ తఆలా ఒక గడువు వరకే వెసులుబాటు కల్పిస్తాడని వారు గుర్తుంచుకోవలెను. ఇంకా ఇహలోకమే కాదు, పరలోకం కూడ ఉన్నది. ఇహలోకంలో కూడ శిక్ష పడవచ్చును, పరలోకంలోనైతే తప్పక శిక్ష పడును. సారాంశమేమనగా మనము పీడిత పాలస్తీనీయుల కొరకు చాలా దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలా వారిని ఈ హింసల నుండి రక్షించుగాక! ఆమీన్.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఈ క్రింది రెండు పరోక్ష అంత్యక్రియలను చదివిస్తానని ప్రకటించిరి. (1) గౌ॥ మన్సూర బాస్మ. వీరు హమీదుర్రహ్మాన్ ఖాన్ సతీమణి. హజ్రత్ నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ (రజి) మరియు హజ్రత్ సాహిబ్జాది అమతుల్ హఫీజ్ బేగం (రజి) పోతి (మనవరాలు.) హజ్రత్ సాహిబ్జాద మిర్జా షరీఫ్ అహ్మద్ (రజి) మరియు హజ్రత్ బూజైనబ్ బేగం (రజి) నవాసీ (మనవరాలు). మృతురాలు మియాం అబ్బాస్ అహ్మద్ ఖాన్ గారి మరియు అమతుల్ బారీ బేగం గారి కుమార్తె. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్ వీరి నికాహ్ చదివిస్తు ఇట్లు ఉపదేశించిరి. నికాహ్ సందర్భమున చదవబడే సూక్తులలో يَاَيُّهَا النَّاسُ اتَّقُوْا رَبَّكُمُ పదములతో రబ్ (పోషకుని) నిష్టాపరత అవలంభించాలని సూచించబడెను. ఇందులో సంజ్ఞ చేయబడినదేమనగా దేవుడు మిమ్ములను పోషించినట్లే ఇప్పుడు మీపై కూడ అటువంటి బాధ్యతలు మోపబడుతున్నవి. వాటిని చెల్లించుటకు మీరు కూడ అదే పోషక భావముతో అల్లాహ్ నిష్టాపరతను పాటించండి. మృతురాలు దేవుని వరములకు కృతజ్ఞ తెలిపేవారు, నిష్కల్మషంగా మాట్లాడేవారు, నమాజ్, ఉపవాసాలను పాటించేవారు, ఖిలాఫత్‌ను చాలా గౌరవించే మహిళ. అల్లాహ్ తఆలా వారిని క్షమించి,కరుణించుగాక! వారి పిల్లలు కూడ వారి సత్కార్యములను కొనసాగింతురుకాక! (2) చౌద్రీ రషీద్ అహ్మద్ గారు మాజీ రిజిస్ట్రార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫైసలాబాద్. హుజూరె అన్వర్ వారి సద్గుణములను ప్రస్తావించి ఇట్లనిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించి,కరుణించుగాక! వారి పిల్లలు కూడ వారి సత్కార్యములను కొనసాగింతురుకాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ- وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا- مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ- وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ- عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ- يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ- اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ-

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*